# ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక





## నీట్ పరీక్షను రద్దు చేయొద్దు

**సుప్రీంలో పిటిషన్ వేసిన 56 మంది ర్యాంకర్లు**

**8న విచారణ జరుపనున్న సుప్రీం కోర్టు**

2లో..


సంపుటి: 2 | సంచిక: 85 | పేజీలు: 4 | వెల: రూ.3/- | శుక్రవారం 5 జులై 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్


# తెలంగాణ అభివృద్ధికి సహకరించండి



## విభజన సమస్యలు పరిష్కరించండి

**తెలంగాణ కేటాయింపులను వెంటనే ఇవ్వండి**

**వేలంగ లేకుండా సింగరేణికి గనులు ఇవ్వాలి**

**ఐటిఐఆర్ ప్రాజెక్టును పునరిద్ధరించి కేటాయించాలి**

**రైల్వే కోచ్ ప్రాజెక్ట్, ప్రతి జిల్లాకు ఓ నవోదయ, కస్తూర్బా స్కూల్స్**

**ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షాలతో భేటీ అయిన సిఎం, డిప్యూటి సిఎం**

**వివిధ అంశాల వారీగా వినతిపత్రాలు అందచేత**

**ఎన్నికల్లయాక రాష్ట్ర అబివృద్ధిపైనే దృష్టి పెట్టామని సిఎం రేవంత్ వెల్లడి**

న్యూఢిల్లీ, జులై 4 (ప్రభాత ఉదయం): తెలంగాణ అభివృద్ధికి సహకరించాలని ప్రధాన మంత్రి నరేంద్రమోదీని కోరామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. విభజన సమస్యలను పరిష్కరించడంతో పాటు, తెలంగాణకు ఇవ్వాల్సిన నిధలును త్వరగా ఇచ్చేలా చూడాలని కోరారు. ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షాతో భేటీ అనంతరం సీఎం, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. ఎన్నికలప్పుడు మాత్రమే రాజకీయాలు..ఆ తర్వాత రాజకీయాలకు అతీతంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సత్సంబంధాలు కొనసాగించాలనే ఆలోచనతోనే ప్రధాని, కేంద్రమంత్రులను కలిశామని అన్నారు. వివిధ శాఖల్లో పెండింగ్‌లో ఉన్న అంశాలపై వినతిపత్రాలు ఇచ్చాం. రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం పనిచేయాలన్న ఆలోచనతోనే వారిని కలిశాం. కేంద్రం వైపు నుంచి కూడా సానుకూల స్పందన కనిపించింది. విభజన సమస్యల పరిష్కారం కోసం కేంద్ర హోంశాఖ చొరవ తీసుకోవాలని రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ఏర్పాటులో భాగంగా విభజన చట్టాలలోని అంశాల గురించి హోంమంత్రి, ప్రధాన మంత్రితో చర్చించామని రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మీడియాకు తెలిపారు. రెండవ రోజు ఢిల్లీ పర్యటనలో భాగంగా గురువారం సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రిలు ప్రధాన మంత్రి, కేంద్ర హోం శాఖ మంత్రిని కలిశారు. రావాల్సిన పెడింగ్ బిల్లులను, సంక్షేమ కార్యక్రమాలను గురించి రాత పూర్వకంగా వినతి పత్రం ఇచ్చారు. ఎన్నికల తర్వాత రాష్ట్ర అభివృద్ధిపైనే పూర్తిగా దృష్టి పెట్టామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రానికి రైల్వే కోచ్ ప్రాజెక్ట్, ప్రతి జిల్లాకు ఓ నవోదయ, కస్తూర్బా స్కూల్స్ ఐటీఐఆర్ ప్రాజెక్ట్ కు తిరిగి అనుమతి మంజూరు చేయాలని

..మిగతా 2లో



## ఉగ్రవాద దేశాలను ఏకాకిని చేయాలి

**ఎస్‌సిఓ సదస్సులో ప్రధాని మోదీ**

న్యూఢిల్లీ, జులై 4 (ప్రభాత ఉదయం): ఉగ్రవాదులను పెంచి పోషించే దేశాలను అంతర్జాతీయ సమాజం ఏకాకిని చేయాలని షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ (ఎస్‌సిఓ) సదస్సులో ప్రధాని మోదీ అన్నారు. కజకిస్తాన్‌లోని అస్తానాలో జరుగుతున్న ఈ సదస్సులో పాల్గొన్న విదేశాంగ మంత్రి జైశంకర్ ప్రధాని మోదీ ప్రకటనను చదివి వినిపించారు. అందులో... ఈ సమయంలో, ఒక దేశ సార్వభౌమాధికారం, స్వాతంత్రం, ప్రాదేశిక సమగ్రత, సమానత్వం, పరస్పర ప్రయోజనం, అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోకపోవడం, బలవంతంగా ఉపయోగించకపోవడం లేదా బలవంతపు ముప్పు వంటివి మన విదేశాంగ విధానానికి ప్రాతిపదికగా ఉండాలి. ఒక దేశ సార్వభౌమాధికారం మరియు ప్రాదేశిక సమగ్రతకు వ్యతిరేకంగా ఎటువంటి చర్య తీసుకోకూడదని మేము అంగీకరించాం. ఎస్ ఈఓ వ్యవస్థ తీవ్రవాద వ్యతిరేక చర్యలకు ప్రాముఖ్యత ఇవ్వాలి. ఉగ్రవాదం సరిహద్దుల నుంచి ఉద్భవించినప్పటికీ, అనేక దేశాలు దాని ప్రభావంతో ఉన్నాయి. మనం ఉగ్రవాదాన్ని పరిష్కరించకపోతే, అది అంతర్జాతీయ, ప్రాంతీయ సహకారానికి ముప్పుగా మారుతుంది. ఉగ్రవాదం ఏ రూపంలో

..మిగతా 2లో

# రాజ్యసభకు కెకె రాజీనామా

**చైర్మన్ ధన్‌కడ్‌కు రాజీనామా పత్రం సమర్పణ**



న్యూఢిల్లీ, జులై 4 (ప్రభాత ఉదయం): కాంగ్రెస్‌లో చేరిన వెంటనే రాజ్యసభ సభ్యత్వానికి కే కేశవరావు గురువారం రాజీనామా సమర్పించారు. ఈ మేరకు ఆయన రాజ్యసభ చైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్‌కు రాజీనామా అందజేశారు. గురువారం ఆయన చైర్మన్ దన్‌కడ్‌ను కలిసి రాజీనామా లేఖను అందచేశారు. బిఆర్ఎస్ పార్టీ ఆయనను రాజ్యసభకు పంపిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సమక్షంలో బుధవారం కేకే కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయన పార్టీ మారడంతో రాజీనామా చేశారు. కేశవరావును బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రాజ్యసభకు నామినేట్ చేశారు. 2020 సెప్టెంబర్‌లో కేకే రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణం చేశారు. మరో రెండేళ్ల పదవీకాలం ఉండగానే రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఆయన గత ఏప్రిల్‌లో పార్టీ మారిన విషయం తెలిసిందే. జాతీయ అధ్యక్షుడి సమక్షంలో పార్టీ చేరి.. తాజాగా రాజ్యసభకు రాజీనామా చేశారు.

## ప్రధాని మోడీ రష్యా పర్యటన ఖరారు

**8నుంచి పది వరకు రష్యా, ఆస్ట్రియాల్లో పర్యటన**

**ప్రధాని పర్యటనప విదేశాంగశాఖ వెల్లడి**



న్యూఢిల్లీ, జులై 4 (ప్రభాత ఉదయం): ప్రధాని నరేంద్ర మోదీ రష్యా పర్యటన ఖరారైంది. ఈ నెల 8-10వ తేదీల్లో ఆయన రష్యాతో పాటు ఆస్ట్రియాలో అధికారిక పర్యటన చేపట్టనున్నట్లు భారత విదేశాంగశాఖ ప్రకటించింది. గత అయిదేళ్లలో ప్రధాని మోదీకి రష్యా పర్యటన ఇది తొలిసారి కావడం గమనార్హం. ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర తర్వాత మాస్కోను సందర్శించనుండటం

..మిగతా 2లో



## మేమంతా కలిసే ఉన్నాం.. మా మధ్యలో ఏమీలేవు

**రాష్ట్రంలో బీఆర్ఎస్ శకం ముగిసింది**

**మంత్రివర్గ విస్తరణపై సీఎం ఆసక్తికర వ్యాఖ్యలు..**

**చంద్రబాబుతో భేటీ గురించి అమిత్ షాకు చెప్పాం**

**పీసీసీ చీఫ్ వ్యవహారం అధిష్టానం పరిశీలనలో ఉంది**

హైదరాబాద్, జులై 4 (ప్రభాత ఉదయం): రాష్ట్ర మంత్రి వర్గ విస్తరణ, పీసీసీ అధ్యక్షుడి నియామకంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కలిసిన తర్వాత డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి వర్గ విస్తరణ గురించి మీడియా ప్రతినిధులు అడగ్గా.. మీరే విస్తరించారు, మీరే వాయిదా వేశారు అంటూ చమత్కరించారు. దీనిపై కాంగ్రెస్ హైకమాండ నుంచే సరైన సమాధానం వస్తుందని చెప్పారు. పీసీసీ చీఫ్ గా తన పదవీకాలం ముగిసేలోపు నూతన అధ్యక్షుడిని నియమించాలని కోరినట్టు చెప్పారు. ఈ విషయంలో మాకు ఏకాభిప్రాయం ఉంది.. మాకేం భిన్నాభిప్రాయాలు లేవని వ్యాఖ్యానించారు. మంత్రివర్గాన్ని విస్తరణ జరగాలని, పీసీసీ అధ్యక్షుడిని నియమించాలని ఏఐసీసీ ప్రెసిడెంట్ తో చెప్పాను. ఈ రెండు అంశాలు అధిష్టానం పరిశీలనలో ఉన్నాయి. మీరే విస్తరించారు. మీరే శాఖలు పంచారు. మీరే వాయిదా వేశారని సీఎం రేవంత్ సరదాగా అన్నారు. ఈనెల 6న ఏపీ చంద్రబాబు నాయుడితో భేటీ

..మిగతా 2లో

## మూసి ప్రక్షాళనపై సీఎం దృష్టి

**మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**



నల్లగొండ, జులై 4 (ప్రభాత ఉదయం): బీఆర్ఎస్ కు గత ఎన్నికల్లో ఏడు స్థానాల్లో డిపాజిట్ రాలేదని మంత్రి కోమటిరెడ్డి వెంటకట్ రెడ్డి అన్నారు. మళ్లీ ఎలా అధికారంలోకి వస్తారు.. పదిహేనేళ్లు ఎలా ఉంటారని ప్రశ్నించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల తర్వాత పాలనపై దృష్టి పెట్టామన్నారు. హైదరాబాదుకు త్రాగునీరు అందించేందుకు మల్లన్న సాగర్ నుంచి నీరు తీసుకొచ్చే

..మిగతా 2లో



2

## జార్ఖండ్ సిఎంగా తిరిగి హేమంత్ సోరెన్

**ప్రమాణం చేయించిన గవర్నర్ రాధాకృష్ణన్**

## ప్రజాభిమానం, పార్టీ శ్రేణుల కృషితో విజయం సాధించా

**పాలమూరు ఎంపీ డీకే అరుణ**

మహబూబ్ నగర్, జులై 4 (ప్రభాత ఉదయం): ప్రజల ఆశీస్సులు, పార్టీ నాయకులు, కార్యకర్తల శక్తి వంచన లేకుండా కృషి ఫలితమే తన విజయమని మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ అన్నారు. గురువారం మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యులు డీకే అరుణ ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మొదటిగా మన పాలమూరుకు విచ్చేసిన సందర్భంగా ఏర్పాటుచేసిన కృతజ్ఞత సభ ఏర్పాటు చేశారు. బిజెపి మక్తల్ ప్రభాకర్ బొక్క బాల్ రెడ్డి కి సన్మానం చేశారు . ఈ సందర్భంగా ఎంపీడీకే అరుణ మాట్లాడుతూ... పార్లమెంట్ నియోజకవర్గం లో అభివృద్ధి పనులు సంపూర్ణంగా చేపట్టి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు.



బిజెపి రాష్ట్ర నాయకులు బొక్క బాల్ రెడ్డి ని ఎంపీ డీకే అరుణ

# తెలంగాణ అభివృద్ధికి సహకరించండి

**మొదటి పేజీ తరువాయి...**

వినతి పత్రంలో పేర్కొన్నారు. తెలంగాణాలో డ్రగ్స్ నిర్మూలన, సైబర్ సెక్యూరిటీకి సహకరించాలని కేంద్రాన్ని కోరారు. రాష్ట్రానికి రావాల్సిన 29 మంది ఐపీఎస్ ఇద్యోగులను కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాన మంత్రి మోదీని కోరినట్లు తెలిపారు. రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణం గురించి చర్చించారు. తెలంగాణకు 25లక్షల ఇండ్లు మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరినట్లు తెలిపారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ... 'తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు, విభజన చట్టంలో పొందుపర్చిన హక్కులు.. ఈ రెండు అంశాలపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షాను కలిశాం. గోదావరి పరిసరాల్లోని బొగ్గు గనులను వేలం లేకుండా ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి కాలరీస్‌కు కేటాయించాలని, రాష్ట్రానికి ఐఐఎం ఇవ్వాలని, ఐటీఆర్ ప్రాజెక్టును తిరిగి పునరుద్ధరించాలని ప్రధానిని కోరాం. వేలం లేకుండా సిగ్గరేణి బొగ్గుగనులను సింగరేణి సంస్థకే కేటాయించాలని, డిఫెన్స్ భూములను అభివృద్ధి కార్యక్రమాలకు ఇవ్వాలని కోరినట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్కమార్క తెలిపారు. ఏపీలో విలీనమైన 5 గ్రామాలను తెలంగాణలో కలపాలని, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి కృషి చేయాలని, తెలంగాణకు 25 లక్షల ఇళ్లు మంజూరు చేయాలని, జిల్లాకో నవోదయ స్కూల్ ఏర్పాటు చేయాలని, విభజన చట్టంలో పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని, రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా మార్చాలని విజ్ఞప్తి చేశాం. మా వినతులకు ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా సానుకూలంగా స్పందించారని భట్టి విక్రమార్క తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలను ప్రస్తావించారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, సింగరేణి బొగ్గు గనులు, పెండింగ్ లో ఉన్న విభజన హామీలు, రక్షణ శాఖ భూముల బదిలీతో పాటు మొత్తం 12 అంశాలపై వినతి పత్రాలు అందించారు. రాష్ట్ర అభివృద్ధి, విభజన చట్టం అంశాలపై ప్రధాని మోడీ, అమిత్ షాకి విజ్ఞాపనలు ఇచ్చామని తెలిపారు. అలాగే.. గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్న సింగరేణి కోల్ బ్లాక్స్ వేలం లేకుండా



ఇవ్వాలని కోరామన్నారు. తెలంగాణకు ఒక ఐఐఎం ఇవ్వాలని కోరామని.. ఐటీఐఆర్ ప్రాజెక్ట్, తెలంగాణలో సెమి కండక్టర్ ప్లాంట్ ఏర్పాటు, ప్రతి జిల్లాకు నవోదయ విద్యాలయం ఇవ్వాలని కోరామన్నారు. అంతేకాకుండా.. కస్తూర్బా విద్యాలయాలు, రక్షణ శాఖ భూములను కోరామన్నారు. విభజన చట్టం షెడ్యూల్ 9,10 అపరిష్కృతంగా ఉన్న అంశాలను వెంటనే పరిష్కారం చూపాలని కోరామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా అభివృద్ధి చేయాలని, రీజనల్ రింగ్ రోడ్ కు ఒకే నంబర్ ఇవ్వాలని ప్రధానిని కోరామని చెప్పారు. రాష్ట్రాన్ని డ్రగ్ ఫ్రీ రాష్ట్రంగా తయారు చేయాలన్నది తమ లక్ష్యమని పేర్కొన్నారు. అంతేకాకుండా.. భద్రాచలం నియోజకవర్గంలోని 5 గ్రామాలు తెలంగాణలో కలపాలని కోరామన్నారు. సాధ్యమైనంత వరకు అన్ని అంశాలను పరిష్కరిస్తామని కేంద్రం హామీ ఇచ్చిందని భట్టి విక్రమార్క చెప్పారు. వరంగల్ కోచ్ ఫ్యాక్టరీ సాధించడం కోసం తమ ప్రయత్నం చేస్తున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. చేరికలపై సిఎం మాట్లాడుతూ గతంలో కెసిఆర్ చేర్చుకున్నప్పుడు ఇలా ఎందుకు మాట్లాడలేదని అన్నారు. ఎమ్మెల్యేల రాకను తాము ఆపలేమని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి విషయంలో వెనక్కి తగ్గేది కూడా లేదన్నారు.



## తెలుగు రాష్ట్రాల సీఎంల సమావేశానికి
# ప్రజాభవన్‌లో ఏర్పాట్లు పూర్తి

### సమావేశ ఏర్పాట్లును పరిశీలించిన డిప్యూటీ సీఎం, సీఎస్

హైదరాబాద్, జులై 4 (ప్రభాత ఉదయం): ఈ నెల 6న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హైదరాబాద్ లో ప్రజా భవన్ లో భేటీ కానున్న నేపథ్యంలో సమావేశ ఏర్పాట్లును తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు గురువారం పరిశీలించారు. ఆయనతో పాటు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వివిధ విభాగాల అధికారులు ప్రజా భవన్ ను సందర్శించారు. సజావుగా ఏర్పాట్లు చేయాలని ఆయా విభాగాల అధికారులకు సూచనలు చేశారు. సమన్వయంతో సమావేశానికి తగు ఏర్పాట్లు చేయాలని ఉప ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ప్రజావాణి ప్రత్యేక అధికారి దివ్య, రహదారులు, భవనాల శాఖ ప్రత్యేక కార్యదర్శి హరిచందన, ప్రొటోకాల్ విభాగం డైరెక్టర్ వెంకట రావు ఇతర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

## మేమంతా కలిసే ఉన్నాం..
# మా మధ్యలో ఏమీలేవు

**మొదటి పేజీ తరువాయి...**

గురించి కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు చెప్పామని వెల్లడించారు. విభజన సమస్యల పరిష్కారానికి చర్చించుకుని ముందుకెళతామన్నారు. ముఖ్యమంత్రుల స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను కేంద్రం చూసుకుంటుందని, అక్కడ కూడా పరిష్కారం దొరక్కపోతే రెండు రాష్ట్రాలు కలిసి చట్టపరంగా పరిష్కారం కనుగొంటామన్నారు. బీఆర్ఎస్ పార్టీకి గత చరిత్ర ఉంది కానీ భవిష్యత్తు లేదని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ పార్టీకి ఇంత దీనావస్థ ఎప్పుడూ లేదని, పార్లమెంటులో సింగిల్ సీటు కూడా లేదని అన్నారు. బీఆర్ఎస్ ఎక్కడుందని టార్చిలైట్ వేసి వెతకాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ప్రజలు కాదు కేసీఆర్ కూడా టార్చిలైట్ వేసి వెతకాల్సిన పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు.



## తెలంగాణలో
# రాగల ఐదురోజులు వర్షాలు

హైదరాబాద్, జులై 4 (ప్రభాత ఉదయం): తెలంగాణలో రాగల ఐదురోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. గురువారం నుంచి శనివారం వరకు రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఆదివారం, సోమవారాల్లో పలు జిల్లాల్లో భారీ వర్షాలు పడే సూచనలున్నాయని పేర్కొంది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో అక్కడక్కడ వానలు కురిసే ఛాన్స్ ఉందని పేర్కొంది. అలాగే, పలుచోట్ల ఉరుములు, మెరుపులు, 30–40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని చెప్పింది. సోమవారం మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్, ములుగు, భూపాలపల్లి, మహబూబాబాద్, వరంగల్, జనగాం జిల్లాలో భారీ వానలు కురుస్తాయని తెలిపింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, సూర్యాపేట, వరంగల్, హన్మకొండ, సిద్దిపేట, భువనగిరి, హైదరాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలుపడుతాయని చెప్పింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

# ఉగ్రవాద దేశాలను ఏకాకిని చేయాలి

**మొదటి పేజీ తరువాయి...**

ఉన్నా ఖండించాల్సిందే. ఉగ్రవాదానికి మద్దతిచ్చే, ఉగ్రవాదులను సృష్టించే దేశాలను అంతర్జాతీయ సమాజం ఏకాకిని చేయాలి. సీమాంతర ఉగ్రవాదానికి బలమైన ప్రతిస్పందనతో పాటు, మేము తీవ్రవాద ఫైనాన్సింగ్ మరియు రిక్రూట్‌మెంట్‌ను నిరోధించాలి. యువతలో విభజన భావజాల వ్యాప్తిని నిరోధించాలి. మనం ఎదుర్కొనే మరో సవాలు కాలానుగుణ మార్పు. మేము ప్రత్యామ్నాయ ఇంధనాలకు మారడానికి, ఎలక్ట్రిక్ వాహనాలను స్వీకరించడానికి మరియు వాతావరణ–నిరోధక మౌలిక సదుపాయాలను నిర్మించడానికి తీవ్రంగా కృషి చేస్తున్నాం... అని ప్రధాని మోదీ చెప్పారు.

# ప్రధాని మోడీ రష్యా పర్యటన ఖరారు

**మొదటి పేజీ తరువాయి...**

ఇదే మొదటిసారి. అదేవిధంగా.. భారత ప్రధాని ఆస్ట్రియాకు వెళ్లడం 41 ఏళ్లలో ఇదే ప్రథమం. రష్యా అధ్యక్షుడు పుతిన్ ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ ఈ నెల 8, 9వ తేదీల్లో ఆ దేశంలో పర్యటించనున్నారు. 22వ భారత్– రష్యా వార్షిక శిఖరాగ్ర సమావేశంలో పాల్గొంటారు. ఇరుదేశాల మధ్య సంబంధాలను నేతలిద్దరూ సమీక్షిస్తారు. ప్రాంతీయ, ప్రపంచ అంశాలపై చర్చలు జరుపుతారు. అనంతరం ఆస్ట్రియాను సందర్శించనున్నారు. స్థానిక నేతలతో సమావేశమవుతారు. అక్కడి వ్యాపార ప్రముఖులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. మాస్కో, వియన్నాల్లోని ప్రవాస భారతీయులతోనూ సంభాషిస్తారు' అని విదేశాంగశాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ప్రధాని మోదీ ఇంతకు మునుపు 2019లో రష్యాలో జరిగిన ఆర్థిక సదస్సుకు హాజరయ్యారు. వ్యూహాత్మక భాగస్వామ్యంలో భాగంగా ఇప్పటివరకు రష్యా, భారత్‌ల నడుమ 21 సార్లు వార్షిక భేటీలు జరిగాయి. చివరిసారిగా 2021 డిసెంబరులో దిల్లీ వేదికగా పుతిన్ ఈ చర్చల్లో పాల్గొన్నారు. మూడేళ్ల విరామం అనంతరం 22వ వార్షిక సమావేశం జరగనుంది. ఈ క్రమంలోనే ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని ముగించే విషయాన్ని కూడా పుతిన్‌తో మోదీ చర్చించే అవకాశం ఉన్నట్లు భావిస్తున్నారు.

# మూసి ప్రక్షాళనపై సీఎం దృష్టి

**మొదటి పేజీ తరువాయి...**

పనులకు త్వరలోనే టెండర్లు పిలుస్తామని వెల్లడించారు. మూసి ప్రక్షాళనపై ముఖ్యమంత్రి దృష్టి సాధించారన్నారు. త్వరలో అది పూర్తి అవుతుందన్నారు. ఆగస్టు 15 లోపు రుణమాఫీ అయిపోతుందని చెప్పారు. 4 వేల 500 కోట్లతో హైదరాబాద్, విజయవాడ ఎక్స్ప్రెస్ హైవే సెప్టెంబర్ లో టెండర్లు పిలుస్తున్నామని.. ఉప్పల్, ఘట్కేసర్ ఫ్లైఓవర్ పాత టెండర్ రద్దుచేసి గడ్కరితో మాట్లాడి కొత్త టెండర్ నెలరోజులు లోపు పిలుస్తాని వెల్లడించారు. యాదగిరిగుట్ట ఆలయానికి భాస్కర్ రావు అనే అధికారిని పెట్టి ఆరు నెలల్లో భక్తుల సౌకర్యాలను మెరుగుపరిచాము.



# రాజ్యాంగ ఉల్లంఘనలో మోడీ ఫస్ట్

### ఉల్టా కాంగ్రెస్‌పై ఆరోపణలు దారుణం
### సభను తప్పదోవ పట్టించేలా మోడీ వ్యాఖ్యలు
### స్పీకర్‌కు లేఖ రాసిన కాంగ్రెస్ నేత మాణికం ఠాకూర్

న్యూఢిల్లీ, జులై 4 (ప్రభాత ఉదయం): రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడుతున్న మోడీ ప్రభుత్వం ..రాజ్యాంగానికి అతిపెద్ద వ్యతిరేకి కాంగ్రెస్ పార్టీయేనని మోడీ చేస్తున్న ఆరోపణలపై కాంగ్రెస్ మండిపడింది. ప్రజల్ని తప్పుదోవ పట్టించేందుకు కల్లబొల్లిమాటలు చెబుతోందని ప్రధాని మోదీ విమర్శించిన నేపథ్యంలో.. కాంగ్రెస్ పార్టీ లేఖాస్త్రం సంధించింది. మోదీ, భాజపా ఎంపీ అనురాగ్ ఠాకూర్ సత్యదూరమైన ప్రకటనలు చేస్తూ సభను తప్పుదోవ పట్టించారని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు కాంగ్రెస్ సీనియర్ నేత మాణికం ఠాగూర్ లేఖ రాశారు. రాజ్యాంగంలోని 115(1) నిబంధన ప్రకారం వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిబంధనల ప్రకారం ఎవరైనా ఎంపీ సభలో అసత్య ప్రకటనలు చేస్తే.. సభాముఖంగా వాటిని తూర్పారబెట్టాలని ఎవరైనా సభ్యులు భావించినప్పుడు ఈ అంశాన్ని లేవనెత్తక ముందే సభాపతికి లేఖ రాయాల్సి ఉంటుంది. చర్చ జరిపిన తర్వాత ఆ ప్రకటనలు తప్పని నిరూపిస్తే.. రికార్డుల నుంచి ఆ వ్యాఖ్యలను తొలగిస్తారు. మంగళవారం ప్రధాని మోదీ లోక్‌సభలో మాట్లాడుతూ.. మహిళలకు నెలకు రూ.8,500 ఇస్తామని కాంగ్రెస్ తప్పుడు వాగ్దానం చేసిందని అన్నారు. ఈ అంశాన్ని ఠాకూర్ లేఖలో ప్రస్తావించారు. విజయం సాధించి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఇస్తామని చెప్పామని, అది తప్పుడు వాగ్దానం ఎలా అవుతుందని ప్రశ్నించారు?ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ ఒంటరిగా పోటీ చేసిన రాష్ట్రాల్లో 16 చోట్ల ఓట్ షేర్ పడిపోయిందని మోదీ అన్నారని, అయితే, హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ తదితర రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఓట్ షేర్ అనూహ్యంగా పెరిగిందని, మోదీవి తప్పుడు ప్రకటనలు కాదా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలో ఆర్మీ జవాన్లకు బుల్లెట్ ప్రూఫ్ జాకెట్లను కేంద్రం సమకూర్చలేదని ప్రధాని మోదీ అనడం ఏమాత్రం సరికాదని, అప్పట్లో బుల్లెట్ ప్రూఫ్ జాకెట్ల కొరత ఉన్న మాట వాస్తవమే అయినప్పటికీ, అసలు జాకెట్లే లేవని చెప్పడం సమంజసం కాదన్నారు. ముంబయి దాడుల సమయంలో స్థానిక పోలీసులకు కూడా బు÷–లలెట్ ప్రూఫ్ జాకెట్లు సమకూర్చామని చెప్పారు. ఇండియన్ ఆర్మీక్కి ÷టైర్ జెట్‌లను అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వలేదని మోదీ చెప్పడంలో ఎలాంటి వాస్తవం లేదని, యూపీఏ అధికారంలో ఉన్నప్పుడు జాగ్వార్, మిగ్ 29, ఎస్‌యూ–30, మిరాజ్–2000 లాంటి ÷టైర్ జెట్‌లతో న్యూక్లియర్ బాంబులు, అగ్ని, పృథ్వీ, అకాశ్, నాగ్, త్రిశూల్ ఆ తర్వాత బ్రహ్మోస్ లాంటి అద్భుత క్షిపణులు అందుబాటులో ఉన్నాయన్నారు. భాజపా అధికారంలోకి వచ్చిన తర్వాత దారిద్య్రరేఖకు దిగువన ఉన్న 25 కోట్ల మందిని అభివృద్ధి పథంవైపు నడిపంచామన్న ఠాకూర్ వ్యాఖ్యల్లోనూ నిజం లేదన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క రోజు కూడా సెలవు తీసుకోకుండా మోదీ పని చేస్తున్నారని పాలక పక్షం గొప్పలు చెప్పుకుంటోందని, వివిధ రాష్ట్రాల ఎన్నికల ప్రచారాలకు వెళ్లిన మోదీ.. ఏ రకమైన సెలవులు తీసుకొని వెళ్లారో సభకు చెప్పాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. ఇలా అధికార భాజపా అసత్య ప్రకటనలు రికార్డులో ఉంచుతూ.. నిజం మాట్లాడిన ప్రతిపక్ష నేత రాహుల్ వ్యాఖ్యలను ఎలాంటి చర్చ లేకుండానే రికార్డుల నుంచి తొలగించడం సరికాదని ఠాకూర్ అభిప్రాయపడ్డారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చకు బుధవారం రాజ్యసభలో మోదీ సమాధానమిస్తూ.. రాజ్యాంగాన్ని కాపాడడమనే అంశంపై ఎన్నికల్లో పోరాడినట్లు విపక్షం చెప్పడాన్ని తప్పుబట్టిన సంగతి తెలిసిందే.




# నీట్ పరీక్షను రద్దు చేయొద్దు

### సుప్రీంలో పిటిషన్ వేసిన 56మంది ర్యాంకర్లు
### 8న విచారణ జరుపనున్న సుప్రీం కోర్టు

న్యూఢిల్లీ, జులై 4 (ప్రభాత ఉదయం): నీట్–యూజీ 2024 పరీక్షలో అవకతవకలు, పేపర్ లీకేజీల వ్యవహారంపై దాఖలైన పిటిషన్లపై సుప్రీం కోర్టు త్వరలోనే విచారణ చేపట్టనుంది. ఈ నేపథ్యంలో తాజాగా 56 మంది నీట్ ర్యాంకర్లు సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. నీట్ పరీక్షను రద్దు చేయకుండా కేంద్రంతోపాటు ఎన్‌టీఏను ఆదేశించాలని కోరారు. నీట్ వ్యవహారంపై ఇప్పటివరకు 26 పిటిషన్లు దాఖలు కాగా.. వీటన్నింటినీ జులై 8న సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరపనుంది. పరీక్ష రద్దు చేయడం అనేది నిజాయతీగా, కష్టపడి చదివే విద్యార్థులకు ఎంతో నష్టం చేస్తుంది. విద్యాహక్కు ఉల్లంఘనకూ దారితీస్తుంది. అందుకే నీట్–యూజీని రద్దు చేయకుండా కేంద్రంతోపాటు ఎన్‌టీఏకు ఆదేశాలివ్వాలని గుజరాత్‌కు చెందిన సిద్దార్థ్ కోమల్ సింగ్లాతోపాటు మరో 55 మంది విద్యార్థులు సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. దీంతోపాటు మే 5న నిర్వహించిన పరీక్షలో అవకతవకలకు పాల్పడిన వారిని గుర్తించి, కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర విద్యాశాఖను ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు.నీట్–యూజీ 2024 పరీక్షలో అవకతవకలు, లీకేజీ ఆరోపణల నేపథ్యంలో ఆ పరీక్షను రద్దు చేసి మళ్లీ కొత్తగా నిర్వహించాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. అభ్యర్థుల్లో 1563 మందికి గ్రేస్ మార్కులు కలపడం, నీట్‌ను రద్దు చేయడం, ఓఎంఆర్ షీట్లు అందకపోవడం, న్యాయస్థానం పర్యవేక్షణలో దర్యాప్తు వంటి అంశాలపై సుప్రీం కోర్టులో దాదాపు 26 పిటిషన్లు దాఖలయ్యాయి. వీటన్నింటిని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలో జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం జులై 8న విచారించనుంది.

# జార్ఖండ్ సిఎంగా తిరిగి హేమంత్ సోరెన్

### ప్రమాణం చేయించిన గవర్నర్ రాధాకృష్ణన్

రాంచీ, జులై 4 (ప్రభాత ఉదయం): జేఎంఎం నేత హేమంత్ సోరెన్ ఝార్ఖండ్ ముఖ్యమంత్రిగా మూడోసారి పగ్గాలు చేపట్టారు. గురువారం సాయంత్రం ఆయన సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. రాంచీలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ఆయనతో ప్రమాణం చేయించారు. భూకుంభ కోణం కేసులో అరెస్టయి ఇటీవలే బెయిల్‌పై విడుదలైన హేమంత్.. 5 నెలల తర్వాత మళ్లీ ఇప్పుడు ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించారు. భూ కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో జనవరి 31న ఈడీ అధికారులు హేమంత్ సోరెన్‌ను అరెస్టు చేశారు. ఈ పరిణామానికి కొద్దిసేపటి ముందే ఆయన సీఎం పదవికి రాజీనామా చేశారు. దీంతో ఫిబ్రవరి 2న చంపయీ సోరెన్ రాష్ట్ర 12వ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. హేమంత్‌కు హైకోర్టు తాజాగా బెయిల్ మంజూరు చేయడంతో అయిదు నెలల తర్వాత జూన్ 28న బిర్సా ముండా జైలు నుంచి ఆయన విడుదలయ్యారు. ఈ తరుణంలో బుధవారం చంపయీ సోరెన్ తన సీఎం పదవికి రాజీనామా చేశారు. జేఎంఎం సారథ్యంలోని కూటమి ఎమ్మెల్యేలంతా బుధవారం సమావేశమై హేమంత్ సోరెన్‌ను తమ సభాపక్ష నేతగా ఎన్నుకున్నారు. అనంతరం గవర్నర్‌ను కలిసిన హేమంత్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. దీనికి గవర్నర్ అంగీకరించడంతో రాష్ట్ర 13వ ముఖ్యమంత్రిగా గురువారం ఆయన ప్రమాణస్వీకారం చేశారు. కాగా.. కొత్త కేబినెట్‌లో సీఎం సతీమణి కల్పనా సోరెన్‌కు చోటు దక్కే అవకాశాలున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. జార్ఖండ్ ముఖ్యమంత్రిగా హేమంత్ సోరెన్ ప్రమాణస్వీకారం చేశారు. గురువారం సాయంత్రం 5 గంటలకు రాజ్‌భవన్‌లో ఈ కార్యక్రమం జరిగింది. తొలుత జులై 7వ తేదీన ఆయన సీఎంగా ప్రమాణం చేయొచ్చని వార్తలు వచ్చాయి కానీ, నాటకీయ పరిణామాల మధ్య ఆయన జులై 4నే సీఎంగా బాధ్యతలు చేపట్టారు. ఈ ప్రమాణస్వీకార కార్యక్రమానికి జార్ఖండ్ ముక్తి మోర్చా పితామహుడైన హేమంత్‌తో సోరెన్ తండ్రి, మాజీ సీఎం శిభు సోరెన్ హాజరయ్యారు.



# ప్రజల సేవకు విరమణ లేదు

### చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య. మొయినాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో మండల పాలకవర్గానికి ఘనంగా సన్మానం



పదవీకాలం ముగిసిన ప్రజా ప్రతినిధులతో ఎమ్మెల్యే కాలే యాదయ్య

మొయినాబాద్ జులై 04 (ఉదయం) పదవీకే విరమణ కానీ ప్రజల సేవకు కాదని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. గురువారం మొయినాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి సంధ్య ఆధ్వర్యంలో మండల పరిషత్ పాలక వర్గమైన మాజీ ఎంపీపీ నక్షత్రం జేవంతు, మాజీ వైస్ ఎంపీపీ మమత, మాజీ ఎంపీటీసీలకు సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ నెల 3వ తేదీ మాజీ ఎంపీపీ, మాజీ ఎంపీటీసీలకు పదవీ కాలం ముగియడంతో ఈ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా చేవెళ్ల ఎమ్మెలే కాలె యాదయ్య పాల్గొని ఆయన మాజీ ఎంపీపీ నక్షత్రం జేవంతు, మాజీ వైఎస్ ఎంపీపీ మమతతో పాటు మాజీ ఎంపీటీసీలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యాదయ్య మాట్లాడుతూ... ఐదు సంవత్సరాల పాటు ఎంపీటీసీలుగా మండలంలో ప్రజాప్రతినిధులుగా పని చేసిన సభ్యులు బుధవారంతో పదవీ విరమణ పొందారని సూచించారు. పదవీ విరమణ పొందిన పదవీకే విరమణ కానీ ప్రజల సేవకు కాదని సూచించారు. మళ్లి ప్రజాప్రతినిధులుగా గెలుపొందాలని ఆయన అన్నారు. ఐదు సంవత్సరాల పాటు ప్రజా సేవలో పార్టీలకు అతీతంగా పని చేసినందుకు వారిని అభినందించారు. ప్రజలకు సేవ కార్యక్రమాలను చేసినప్పుడే ప్రజలు మిమల్ని గుర్తిస్తారని ఆయన అన్నారు. అనంతరం మాజీ ఎంపీపీ నక్షత్రం జేవంతు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం మండల అధికారులు, ఎంపీటీసీలు కలిసి సహకరించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఐదు సంవత్సరాల పాటు గ్రామాల అభివృద్ధి కోసం తన వంతు సాయశక్తుల కృషి చేయడం జరిగిందన్నారు. ఎలాంటి పోరపాట్లు ఉన్నా క్షమించాలని కోరారు. అధికారులు అందుబాటులో ఉంటూ అభివృద్ధికి సహకరించారని తెలిపారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి టి. సంజయ్కుమార్, మాజీ జెడ్పీటీసీ కాలే శ్రీకాంత్, మాజీ వైస్ ఎంపీపీ మమత, ఎంపీడీవో సంధ్య, మండల సూపరెండెంటెంట్ సులోచన, అకౌంటెంట్ రవీందర్, మండల కార్యాలయ సిబ్బంది లక్ష్మి, పాండు, శ్రీకాంత్, సరిత, మాజీ ఎంపీటీసీలు మోర శ్రీనివాస్, అర్చనయాదయ్య, సుజాతరాజు, అర్జున్, అంజయ్య, రవీందర్రెడ్డి, మల్లేష్, రాంరెడ్డి, అనసూయ, ప్రభావతి గణేష్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కొమురయ్య జీవితం స్ఫూర్తిదాయకం

### పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య
### సాయుధ పోరాటతొలి అమరుడు దొడ్డి కొమరయ్య..
### మాజీ కౌన్సిలర్,సీనియర్ బీఆర్ఎస్ నాయకులు ఎస్.వెంకటేష్ కురుమ

రాజేంద్రనగర్,జులై 04(ప్రభాత ఉదయం) తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని,అతని జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని మాజీ కౌన్సిలర్,సీనియర్ బీఆర్ఎస్ నాయకులు ఎస్.వెంకటేష్ కురుమ అన్నారు.గురువారం కొమురయ్య వర్ధంతిని పురస్కరించుకొని హైదరాబాద్ పాలమూరు కురుమ సంఘం అధ్యక్షులు ఎస్.వెంకటేష్ కురుమ ఆధ్వర్యంలో బాబుల్ రెడ్డినగర్ లో నిర్వహించారు.కొమురయ్య చిత్రపటాలకు వెంకటేష్ కురుమ పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూమికోసం,భుక్తి కోసం,వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పు కణిక కొమురయ్య అని అన్నారు.సాయుధ పోరాట అమరుడు దొడ్డి కొమురయ్య త్యాగం మరవలేనిదన్నారు.ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.దొడ్డి కొమురయ్య ఎంతోమందికి స్ఫూర్తి అని హైదరాబాద్ కురుమ సంఘం ప్రతినిధులు అన్నారు.కొమురయ్య పోరాట స్ఫూర్తిని వివరించారు.దొడ్డి కొమరయ్య నిజాం నిరంకుశపాలనకు,రజకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా ఎదురొడ్డి పోరాడి ప్రజల్లో ఉత్తేజాన్ని తీసుకొచ్చిన గొప్ప వ్యక్తి అని ఘనంగా శ్లాఘించారు. పోరాట పటిమ,ఉద్యమాలు నేటి తరం వారికి స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు.నాటి దోపిడీ,పీడన, హింసలకు వ్యతిరేకంగా తన గొంతెత్తారని పేర్కొన్నారు.కురుమలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు.ప్రతీ ఒక్కరు విద్యావం తులైనప్పుడే అన్నింటా ముందు ఉంటారన్నారు.ఈ కార్యక్రమంలోబాబుల్ రెడ్డి నగర్ ఉమ్మడి దేవాలయ కమిటీ అధ్యక్షులు ఉప్పల్ శ్రీనివాస్,పోతురాజు మల్లేష్ ,లక్ష్మణ్, రాములు,ఆనంద్,శంకర్,మహేష్, రఘువీర్,తిమ్మప్ప,ప్రవీణ్,సన్నీ,నవీన్,గిర్ని రాజు, రిషి,కురువ యువకులు పాల్గొన్నారు.



# 4న పలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరాలో అంతరాయం

హైదరాబాద్,జులై 04(ప్రభాత ఉదయం) మహా నగరానికి తాగునీరు సరఫరా చేసే సింగూరు 3,4 ఫేజులకు విద్యుత్తు సరఫరా చేసే 132 కేవీ పెద్దాపూర్,కంది సబ్ స్టేషన్లలో టీజీ ట్రాన్స్ కో మరమ్మతు పనులు నేపథ్యంలో సరఫరకు అంతరాయం ఉంటుందని జలమండలి ఒక ప్రకటన తెలిపింది.ఈనెల 4వ తేదీ 7 గంటల నుంచి మరుసటి రోజు శుక్రవారం ఉదయం 7 గంటల వరకు సరఫరకు అంతరాయం ఉంటుందని తెలిపారు. 24 గంటల పాటు షేక్ పేట్,జూబ్లీహిల్స్, సోమాజిగూడ, బోరబండ,మూసాపేట్,కేపీహెచ్ బీ,హైదర్ నగర్,నల్లగండ్ల, చందానగర్,హుడాకాలనీ,హఫీజ్ పేట్,మణికొండ,నార్సింగి,మంచిరేవుల,తెల్లాపూర్, తదితర ప్రాంతాలలో పూర్తిగా అంతరాయం. భోజగుట్ట రిజర్వాయర్ కేపీహెచ్ బీ,హైదర్ నగర్,బంజారా,ఎర్రగడ్డ తదితర ప్రాంతాలలో లో-ప్రెజర్ తో నీటి సరఫరా జరుగుతుందని పేర్కొన్నారు.అంతరాయం ఏర్పడే ప్రాంతాలలోని వినియోగదారులు నీటిని పొదుపుగా వాడుకోవాలని జలమండలి సూచించింది.



అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బిజెపి నాయకులు

# గద్వాల్ జిల్లాలో బిసి హాస్టల్ నూతన భవనాన్ని ఏర్పాటు చేయాలి

### ఏబీవీపీ జిల్లా కన్వీనర్ సురేష్

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 4(ప్రభాత ఉదయం) గద్వాల్ జిల్లా కేంద్రం లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు , కళాశాలలో చదువుతున్నా విద్యార్థులకు వివిధ గ్రామల నుంచి జిల్లా కేంద్రనికి వచ్చి చదువుకుంటున్న విద్యార్థులకు హాస్టల్ వసంతి లేక విద్యకు దూరమౌన్నారు అందువల్ల మరొక బి సి హాస్టల్ ఏర్పాటు చేయాలనీ అదేవిధంగా ప్రస్తుతం ఉన్న హాస్టల్ లో కనీస వసతులు కల్పించాలని అలాగే ఆన్లైన్ దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి హాస్టల్ లో సీటు కేటాయించాలని అదనపు కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.. ఈ కార్యక్రమం లో నరేష్, గణేష్, నరేష్ పటేల్ , అనిల్, పవన్ తదితరులు పాల్గొన్నారు...




# టిడిపి హయంలోనే అట్టడుగు వర్గాలకు న్యాయం: సామ భూపాల్ రెడ్డి

### తెలంగాణలో టీడీపీకి పూర్వవైభవం తీసుకొస్తాం
### రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి సత్తా చూపిస్తాం..
### టీడీపీతోనే పేదల అభ్యున్నతి..

హైదరాబాద్,జులై 04(ప్రభాత ఉదయం) రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తామని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సామ భూపాల్ రెడ్డి అన్నారు. తెలంగాణలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ పార్టీ సత్తా చూపిస్తామని స్పష్టం చేశారు. గురువారం ఎన్టీఆర్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేఖల సమావేశంలో ఆయన ప్రసంగించారు.ఈ సందర్భంగా సామ భూపాల్ రెడ్డి మాట్లాడుతూ... చరిత్రలో నిలిచిపోయే విధంగా పార్టీ శ్రేణులు పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుకు ఘనస్వాగతం పలుకనున్నారన్నారు.బడుగు, పార్టీ బలపేతమే లక్ష్యంగా అందరు కలిసికట్టుగా పనిచేద్దామని ఆయన పిలుపునిచ్చారు. బలహీనవర్గాలతో పాటు పేదల అభ్యున్నతి కోసం నిరంతరం పాటు పడే పార్టీ తెలుగుదేశమనితెలిపారు.తెలంగాణ ప్రాంతంలో చరిత్రాత్మకమైన కార్యక్రమాలను అమలు చేసిన ఘనత ఎన్టీఆర్,చంద్రబాబు నాయుడుకు ఉందన్నారు.చంద్రబాబు నాయకత్వంలో పార్టీ రాష్ట్రంలో తిరిగి పూర్వవైభవం సంతరించుకుని బడుగు,బలహీనవర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం చేసేందుకు కృషి చేస్తాం అన్నారు. రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి నెల్లూరి దుర్గాప్రసాద్, సూర్యదేవరలతలు మాట్లాడుతూ..రెండు తెలుగు రాష్ట్రాల మధ్య చర్చలు పాజిటీవ్ వేవ్‌లో జరుగుతాయని ఆశిస్తున్నామన్నారు.దేశంలో మొదటి రెండు స్థానాలలో ఉండాలని రెండు రాష్ట్రాలు ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు వెల్లడించారు. గతంలో పార్టీ ఫిరాయింపుల విషయంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గతంలో ప్రారంభించిన చెడు సాంప్రదాయానికి ఇప్పుడు ఆయన పార్టీయే బల్కైపోతున్న పరిస్థితిని చూస్తున్నామని,టీడీపీ వైపు కూడా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చూస్తున్నారన్నారు. టీడీపీ నుంచి వెళ్లిన వారిని తిరిగి పార్టీలోకి ఆహ్వానిస్తున్నామన్నారు.ఏపీ సీఎంగా ప్రమాణస్వీకారం చేసి మొట్టమొదటిసారిగా హైదరాబాద్‌కు వస్తున్నందుకు పార్టీ శ్రేణుల్లో పండగ వాతావరణం నెలకొందని,ఘనస్వాగతం పలుకనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి డాక్టర్ ఏఎస్ రావు, నాయకుడు కడియాల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి లాకర్‌లో గోల్డ్ సీజ్



హైదరాబాద్, జులై 04(ప్రభాత ఉదయం) పటాన్ చెరువు బిఆర్ఎస్ ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి లాకర్ నుంచి 1.2 కేజీల గోల్డ్ బిస్కెట్లను స్వాధీనం చేసుకున్నారు ఈడీ అధికారులు. ఇటీవల మహిపాల్‌రెడ్డి ఇంట్లో ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. 2 రోజుల పాటు ఆయన నివాసం, ఆఫీస్ లు, బంధువుల ఇళ్లలో సోదాలు జరిపారు. మొత్తం రూ.300 కోట్ల అవినీతి జరిగిందని సోదాల్లో గుర్తించారు. మైనింగ్ తవ్వకాల్లో అక్రమాలకు పాల్పడ్డారని ఈడీ కేసు నమోదు చేసింది. రూ.39కోట్ల ట్యాక్స్ ఎగ్గొట్టినట్టు ఎమ్మెల్యేపై ఆరోపణలు రావడంతో.. ఈడీ రంగంలోకి దిగింది. జులై 2న ఈడీ విచారణ కు హాజరు కావాలని నోటీసులు జారీ చేయడంతో ఆయన హాజరయ్యారు. స్టేట్‌మెంట్ రికార్డ్ అనంతరం ఈడీ కార్యాలయం నుంచి ఆయన వెళ్లిపోయారు. మళ్లీ విచారణకు పిలిస్తే వస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులకు తెలిపారు. మహిపాల్ ఇచ్చిన వాగ్మూలం ఆధారంగా ఈడీ దూకుడు పెంచింది. గురువారం పటాన్‌చెరులోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్‌లో ఎమ్మెల్యే పేరుతో రిజిస్టర్ అయిన లాకర్లలో సుమారు రూ.1 కోటి విలువైన బంగారాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు.



అత్తాపూర్లో సిసి రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సంగీత

# డివిజన్ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం

### కార్పొరేటర్ సంగీత గౌరీ శంకర్
### అభివృద్ధి పనులు నాణ్యతగా చేపట్టాలి
### సిసి రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్ సంగీత

రాజేంద్రనగర్,జూలై 04(ప్రభాత ఉదయం) అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఎం సంగీత గౌరీ శంకర్ అన్నారు. గురువారం రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ డివిజన్ పరిధిలోని వాసుదేవారెడ్డినగర్ కాలనీలో జరుగుతున్న అభివృద్ధి పనులను కార్పొరేటర్ సంగీత గౌరీ శంకర్, జిహెచ్ఎంసి అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. రూ 21 లక్షల నిధులతో నూతనంగ నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను బస్తీ వాసులు,అధికారులతో కలిసి సీసీ రోడ్డు నిర్మాణ పనులను సందర్శించి పర్యవేక్షించారు.రోడ్డు పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు.పనుల పురోగతి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.అలాగే స్థానికులతో మాట్లాడి నాణ్యత గురించి అడిగారు.అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ,త్వరిత గతిన పనులను పూర్తి చేయాలని,అలసత్వం వహిస్తే ఊరుకునేది లేదని అధికారులకు,సిబ్బందికి ఆదేశించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ సంగీత గౌరీ శంకర్ మాట్లాడుతూ...ప్రజల సంక్షేమం,అభివృద్ధి విషయం లో ఎక్కడ రాజీ పడటంలేదన్నారు.అత్తాపూర్ డివిజన్ పరిధిలో ఇప్పటి వరకు 90 శాతం పనులు పూర్తయ్యాయని, మిగతా పనులను దశల వారీగా చేపట్టనున్నట్లు చెప్పారు.వాసుదేవారెడ్డినగర్ కాలనీలో 25 ఏళ్లుగా నెలకొన్న సీసీ రోడ్డు సమస్య శాశ్వతంగా పరిష్కారం కానుందన్నారు. డివిజన్ పరిధిలో ఎటువంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే క్షేత్రస్థాయిలో అధికారులతో పర్యటించి పరిష్కరిస్తానని ప్రజల హామీ ఇచ్చారు.కార్పొరేటర్ వెంట రాజేందర్ సర్కిల్ అధికారులు, వర్క్ ఇన్స్పెక్టర్ రాజు, కాలనీ ప్రజలు, బిజెపి పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# విద్యాసంస్థల బందు విజయవంతం

### నీట్ లీకేజ్‌కి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి
### నీట్ పరీక్షను రద్దుచేసి మళ్లీ నిర్వహించాలి..
### లీకేజ్ చేసిన వారిపై తక్షణమే చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి..
### ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కె.వై.ప్రణయ్






రాజేంద్రనగర్,జులై 04(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ మండల కేంద్రంలో విద్యాసంస్థల బంధు విజయవంతమైందని విద్యార్థి సంఘాల నాయకులు కె.వై.ప్రణయ్ వర్ధన్ అన్నారు.ఎన్ఐఏ పనితీరు,నీట్, నెట్ పరీక్షల్లో అక్రమాలు,పేపర్ లీకేజీని వ్యతిరేకిస్తూ గురువారం విద్యార్థి సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ నియోజకవర్గంలో విద్యా సంస్థలు బంద్ నిర్వహించారు.ఈ సందర్భంగా సంఘాల నాయకులు మాట్లాడుతూ%ౌ%'న్యాయమైన, సమర్థమైన పరీక్షా విరా నిర్వహించడంలో ఎన్డీఏ, విద్యాశాఖ మంత్రి విఫలమయ్యారన్నారు. నెట్ నీట్ పరీక్షల్లో జరిగిన అవకాతవకలు పేపర్ లీకేజ్ కు కేంద్ర బిందువైన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని రద్దు చేయాలని అన్నారు.అందుకు బాధ్యత వహించి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశారు.న్యాయమైన సమర్థమైన పరీక్ష విధానాన్ని నిర్వహించడంలో ఎన్డీఏ ప్రభుత్వం విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు.నిరంతర ప్రశ్నాపత్రాల లీకేజీ పరీక్షల వాయిద్యాల్లో ఇది స్పష్టంగా కనిపించిందన్నారు. ఎక్కడ అన్యాయం జరిగిన తమ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు.యుజిసి కేంద్ర ప్రభుత్వంతో పాటు ఎన్టిఏ దేశంలోని లక్షణాలది మంది విద్యార్థుల జీవితాలతో పదేపదే ఆడుకుంటుందన్నారు.2017లో ఎన్ టి ఏ ప్రవేశపెట్టడంతో విద్య కేంద్రీకరణ ఎజంటను ముందుకు తీసుకురావడానికి ప్రయత్నించిందని గుర్తుకు చేశారు.ఇది పూర్తిగా విఫలమైందని, స్పష్టమైన తర్వాతే దాన్ని కూడా తొలగించడానికి వారు ఎందుకు వెనకడుగుతున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.జాతీయ పరీక్షల సమగ్రహణం క్రిష్ చేయాలని విద్యాసంస్థల స్వయం ప్రతిపత్తిని కాపాడాలని తెలిపారు.ప్రభుత్వ హక్కులు లాగేసుకొని విద్యపై పూర్తిగా నియంత్రణ కోసం కేంద్రం ప్రయత్నిస్తుందన్నారు.కేంద్ర రాష్ట్ర విద్యా సంస్థల్లో సమస్యలు తక్షణమే పరిష్కరించాలని వారు అన్నారు.పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు నెంబర్స్ వెంటనే విజయాలని నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజులు దోపిడీకి నియంత్రణ చట్టం చేసి అధిక ఫీజుల నియంత్రణ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ యుఐ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు రాచమల్ల వర్ధన్,శంషాబాద్ మున్సిపల్ అధ్యక్షుడు మణికంఠ,అభిలాష్,జగదీష్,అజయ్ ఎస్ఎఫ్ఐ నాయకులు సంధ్య,సోహెల్,తరుణ్,అర్జున్,సాయి తేజ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గద్వాలలో వేడెక్కిన రాజకీయం

### బీఆర్ఎస్ ఎమ్మెల్యే పార్టీ చేర్చుకోవద్దంటూ నిరసన చేపట్టిన కాంగ్రెస్ కార్యకర్తలు

### నియోజకవర్గాలలోని అన్నీ కేంద్రాలల్లో కాంగ్రెస్ శ్రేణుల ధర్నా

### సెల్ టవర్ ఎక్కి ఆత్మహత్య ప్రయత్నం చేసిన కాంగ్రెస్ కార్యకర్త




గద్వాల ప్రతినిధి,జూలై4(ప్రభాత ఉదయం) గద్వాల రాజకీయ వేడీ కాకపుట్టిస్తోంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే ను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవద్దంటూ కాంగ్రెస్ శ్రేణులు నియోజకవర్గం చేపట్టిన నిరసన కార్యక్రమాలు మిన్నంటాయి. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అంతే కాకుండా జిల్లా కేంద్రంలో జెడ్పీ చైర్ పర్సన్ సరిత అభిమాని సెల్ టవర్ ఎక్కి దూకుతానని బెదిరింపులకు పాల్పడుతూ హాల్ చల్ చేశాడు. దీంతో జెడ్పీచైర్ పర్సన్ సరిత వర్గీయులు అక్కడికి చేరుకోవడంతో రాజకీయం ఒకసారి రసవతరంగా మారింది. గద్వాల ఎమ్మెల్యేను చేర్చుకోవద్దంటూ నాయకులు ధర్నాతో నియోజకవర్గం హెూరెత్తింది. ఇది ఇలా ఉంటే గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులతో సమావేశాన్ని నిర్వహించి పార్టీ మార్పుపై అభిప్రాయంసేకరించారు. ప్రజా భీ ప్రాయమే తుది నిర్ణయమని వెల్లడించారు. గత కొంత కాలంగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ఆ పార్టీనీ వీడి కాంగ్రెస్ పార్టీలోకి చేరుతారన్నా ప్రచారం కొనసాగింది. అప్పటికే కాంగ్రెస్ అధిష్టానం, మంత్రులతో చేరికపై చర్చించినట్లు సమాచారం. గద్వాల ఎమ్మెల్యే చేరికపై సోషల్ మీడియాలో వరుస కథనాలు రావడంతో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటి చేసి ఓడిపోయిన జెడ్పీ చైర్ పర్సన్ సరిత వర్గంలో ఆందోళన మొదలైంది. నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవితో తమ గోడు విన్నపించుకోవడంతో అధిష్టానం పునరాలోచనలో పడింది. అధిష్టానం గద్వాల ఎమ్మెల్యే బండ్లతో మరోసారి చర్చించినట్లు వినికిడి. కొన్ని రోజుల తర్వాత ఎమ్మెల్యే చేరికపై అదిష్టానం నుంచి గ్రీన్ స్నిగల్ రావడంతో సోషల్ మీడియాతో పాటు, చానల్స్ లో ప్రసారమైంది. దీంతో ఎమ్మెల్యే చేరికపై లైన్ క్లియరెన్స్ రావడంతో ఎమ్మెల్యే వర్గీయులు, నియోజకవర్గ ప్రజలు సంతోషం మునిగిపోయారు. మరో పక్క సరిత వర్గంలో టెన్షన్ మొదలైంది. ఒక వేళ ఎమ్మెల్యే బండ్ల కాంగ్రెస్ పార్టీలో చేరితే తమ భవిష్యత్‌ఏమిటని? అధిష్టానం నామినేటెడ్ పదవి ఇచ్చి సరితకు ప్రాధాన్యత తగ్గిస్తారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జెడ్పీచైర్ పర్సన్ సరిత పదవీ కాలం జూలై 4న ముగుస్తుండటంతో ఆమెకు మద్దతు పలికిన వారిలో ఆందోళన మొదలైంది. డిసెంబర్ నెలలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీ ఆర్ ఎస్ పార్టీ నుండి బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ



నుండి జడ్పి చైర్మన్ సరితా తిరుపతయ్య పోటీ చేసి 7036 స్వల్ప ఓట్ల తేడా తో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసిన సరిత ఓటమి పాలు కావడం జరిగింది. బహుజనవాదంతో సరితా గద్వాల నియోజకవర్గ ప్రజల ఓట్లు సాధించడం లో కొంత విజయం సాధించారని మేదావులు అభిప్రాయపడ్డారు. అయిన చివరి వరకు ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి సరితా తిరుపతయ్య పై పైచేయి సాధించారు.

### ముందు నుంచి ఆధిపత్య పోరు

గద్వాల నియోజకవర్గం లో బిఆరెస్ పార్టీలో ఉన్న సరితా తిరుపతయ్య, బండ్ల కృష్ణ మోహన రెడ్డి మధ్యన ముందునుంచి బీఆర్ఎస్ పార్టీలోనే ఇద్దరి మధ్య ఆధిపత్య పోరు నడిచింది. బీఆర్ఎస్ పార్టీ నుంచి జెడ్పి ఛైర్పెర్సన్ గా ఉన్న సరితా తిరుపతయ్య కు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మధ్య రాజకీయంగా వైరం మొదలు కావడంతో ఇద్దరి మధ్య గ్యాప్ మరింత పెరిగింది. ఒకానొక దశలో జెడ్ పి సమావేశాలకు ఎమ్మెల్యే దూరంగా ఉ ండడం తన జెడ్పిటిసి లను జెడ్ పి సమావేశాలకు హాజరు కాకుండా చేశారని సరిత వర్గం గతంలో ఆరోపించారు. బీఆర్ఎస్ లో ఉంటే తమ భవిష్యత్ ప్రశ్నార్థకంగా ఉంటుందని ఆలోచించి ఎమ్మెల్యే ఎన్నికల కొన్ని నెలల ముందు సరిత రేవంత్ రెడ్డి సమక్షం లో కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు. అనంతరం అసెంబ్లీ ఎన్నికల్లో కృష్ణ మోహన్ రెడ్డి ,సరితా తిరుపతయ్య మధ్యన పోటీ హెూరా హెూరీ గా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఎన్నికల్లో స్వల్ప ఓట్ల మెజారిటీ తో కృష్ణ మోహన్ రెడ్డి గెలుపొందారు. అధికారంలోకి కాంగ్రెస్ పార్టీ రావడం తో గద్వాల నియోజకవర్గం లో అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సరితా తిరుపతయ్య మాటే చెల్లుబాటు అవుతూ వస్తుంది. నియోజకవర్గం లో పోలీస్ వ్యవస్థ దాదాపు ఆమె కనుసన్నా లో వుండే నడుస్తున్నట్లు కాంగ్రెస్ శ్రేణులు బహిరంగానే ప్రచారం చేసుకున్నారు. కొన్ని గ్రామాలలో కాంగ్రెస్ శ్రేణుల ఇష్టారాజ్యంగా మారి అధికారులమీద పెత్తనం చెలాయించేస్థాయికి వచ్చారని తెలుస్తోంది. దీనికి తోడు బీఆర్ఎస్ శ్రేణులను ఇబ్బంది పెట్టిన సందర్భాలున్నాయి. ఇలా ఉండగా అభివృద్ధే ధ్యేయంగా నియోజకవర్గంలో పెండింగ్ లో ఇరిగేషన్ పనులు పూర్తి చేసుకోవాలంటే కచ్చితంగా పార్టీ మారితేనే సాధ్యమని అనుకుని ఎమ్మెల్యే బండ్ల పార్టీ మారేందుకు సిద్ధమయ్యారు. గద్వాల నియోజకవర్గం అభివృద్ధికి దేనికి సిద్ధమని ఎన్నో సందర్భాలలో ఎమ్మెల్యే వెల్లడించారు.



## ఆర్ఎంపీ క్లీనిక్‌లపై డిఎంహెచ్ఓ అధికారులు దాడులు

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 4(ప్రభాత ఉదయం)అనుమతులు లేని క్లీనిక్ లను డిఎంహెచ్ఓ అధికారులు సీజ్ చేశారు. గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.శశికళ మరియు ఉప- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ కే సిద్దప్ప మరియు మాత శిశు సంరక్షణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ జి స్రవంతి ఆద్వర్యంలో %ణఎ.ణజుమీా% కె. మధుసూదన్ రెడ్డి గట్టు, బలిగెర , మాచర్ల గ్రామం లోని ఆర్ఎంపీలు నిర్వహించు ప్రథమ చికిత్స కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. బల్గెర గ్రామంలో ఎస్.కేశవ నాయుడు అన్ రిజిస్టర్ ప్రాక్టీషనర్, "సాక్షి పాలి క్లినిక్ " అనే పేరుతో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్-2010 మరియు రూల్స్-2011 ప్రకారం ఎటువంటి రిజిస్ట్రేషన్ చేసుకోకుండా " సాక్షి పాలి క్లినిక్" నిర్వహిస్తున్నారు. ఈ పాలి క్లినిక్ లో ఆక్సిజన్ సిలిండర్లు, %ద్ఘుఎఎ ఔఘతీఎవతీ,నూూ%2( ఆక్సిజన్ శాతాన్ని కొలిచే మిషన్) మిషన్ , 5 బెడ్స్, ఐ వి స్టాండ్స్, అధిక మొత్తంలో మెడిసిన్స్ (మినీ ఫార్మసీ) ప్రవేట్ హాస్పిటల్స్ కు రిఫర్ చేసే రెఫరల్ స్లిప్స్, ప్రైవేటు ల్యాబ్స్ కు ప్రిఫర్ చేసే రెఫరల్ స్లిప్స్, ఉండడం, ఈ వ్యక్తికి అల్లోపతి ప్రాక్టీస్ చేసేందుకు ఎటువంటి అర్హత లేనందువల్ల మరియు రిజిస్ట్రేషన్ చేసుకోకుండా""" సాక్షి పాలి క్లినిక్""" నిర్వహిస్తున్నందువల్ల, జిల్లా అధికారులు ఈ క్లినిక్ ని మూసివేశారు. అదే విధంగా, బల్గేర గ్రామంలో నర్సింహులు నిర్వహించు ప్రథమ చికిత్స కేంద్రంలో అధిక మొత్తంలో యాంటీబయాటిక్స్ పెయిన్ కిల్లర్స్ , ఇంజక్షన్స్ , సర్జికల్ ఇన్స్ట్రుమెంట్స్, నేబలైజర్, అధిక మొత్తంలో మెడిసిన్స్ ఉన్నందువల్ల ,ఈ మెడిసిన్ని సీజ్ చేశారు ఇకపై ప్రథమ చికిత్స ప్రకారం చికిత్సలు నిర్వహించకుండా అన్ని రకాల వ్యాధులకు చికిత్సలు అందించినట్లయితే క్రిమినల్ కేస్ బుక్ చేసి చర్యలు తీసుకుంటామని అధికారులు ఆదేశించారు. గట్టు గ్రామంలో రాఘవేంద్ర గుప్తా అనే వ్యక్తి ప్రథమ చికిత్స కేంద్రం నిర్వహిస్తున్నారు. ఈ ప్రథమ చికిత్స కేంద్రంలో వాడిన సిరంజిలు సూదులు, కాటన్, గ్లూకోజ్ బాటిళ్లు, వైల్స్, అంపుల్స్, అన్ని ఒకటే బాక్స్ లో వేయడం జరిగింది వీటిని అన్నింటిని బయో మెడికల్ వేస్టేజ్ ప్రకారము డిస్కార్డు చేయవలసిందిగా జిల్లా అధికారులు ఆదేశించారు. లేనిచో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్-2010 ప్రకారము చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు హెచ్చరించారు.

## బాలకార్మిక వ్యవస్థ & వెట్టి చాకిరి నుండి చిన్నారులకు విముక్తి కల్గించి వారి జీవితాలలో

# వెలుగులు నింపడం మనందరి బాధ్యత

### బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కట్టుదిట్టమైన చర్యలు

### ఎస్పీ టి. శ్రీనివాస రావు

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 4(ప్రభాత ఉదయం)సంతోషంగా చదువుకుంటూ ఆటపాటలతో సాగాల్సిన పిల్లల బాల్యాన్ని చిదిమేస్తున్న బాలకార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలి%శీ%చి చిన్నారుల జీవితాల్లో వెలుగులు నింపాల్సిన బాధ్యతా మన అందరి పై ఉందని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు పిలుపునిచ్చారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఆపరేషన్ ముస్కాన్ 10వ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తప్పిపోయిన పిల్లలను, స్కూల్స్ డ్రాప్ ఔట్ అయిన వారిని గుర్తించడం మరియు భిక్షాటన, బాలకార్మికులు, మానవ అక్రమ రవాణా, వెట్టిచాకిరీ మొదలైనవాటిలో నిమగ్నమైన వారిని రక్షించే లక్ష్యంతో చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్-10 పనితీరుపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. సమాజంలో బాలకార్మిక వ్యవస్థ ఒక వ్యాధిలాగా మారిందని, అది ఎంతో మంది అమాయక పిల్లల బాల్యాన్ని నాశనం చేస్తోందని పేర్కొన్నారు. ప్రధానంగా తల్లిదండ్రుల పేదరికం వల్ల పిల్లలు వెట్టిచాకిరీ కోరల్లో చిక్కుకుని తమ బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితి ఎలా ఉన్నా, తమ పిల్లలను మాత్రం వెట్టిచాకిరీ కూపంలోకి నెట్టకూడదని, పిల్లల చదువు కోసం ప్రభుత్వం ఉచితంగా ఎన్నో కార్యక్రమాలు, పథకాలు అమలు చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వెట్టి చాకిరీ నిర్మూలనలో ప్రజా భాగస్వామ్యం ఉండాలని, ప్రజలు కూడా దాన్ని తమ నైతిక బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. జిల్లా పరిదిలో బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని, తల్లి తండ్రులు తమ పిల్లలను స్కూల్ కు పంపకుండా పత్తి పొలాలలో పనులు చేయించడం వల్ల వాళ్ల బంగారు భవిష్యత్ ను వారే నియత్రించినట్లు అవుతుందని ఆ విషయన్ని తల్లీ దండ్రులు గమనించాలని కోరారు . బాలికల మిస్సింగ్ కేసులు జరిగితే పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి పెట్టి చేదించడం జరుగుతుందని ఎస్పీ గారు పేర్కొన్నారు. జిల్లా లో చిన్నారుల కోసం పని చేసే వివిధ శాఖల అధికారులు కూడా తరచూ పాఠశాలలు, కళాశాలలు సందర్శించి బాల్య వివాహాలు, ఎలో ప్మెంట్, స్కూల్ డ్రాప్ ఔట్ జరగడం వల్ల కలిగే నష్టల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. స్కూల్ డ్రాప్ ఔట్ అయిన చిన్నారుల తల్లీ దండ్రులకు కౌన్సిలింగ్ చేసి తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వివిధ శాఖలు "ఆపరేషన్ ముస్కాన్-10" ద్వారా నిరాశ్రయులైన పిల్లలను మరియు భిక్షాటనలో చిక్కుకున్న పిల్లలు మరియు బాలకార్మికులను బలవంతంగా రక్షించడం మరియు పునరావాసం కల్పించడం లక్ష్యంగా 1 జూలై 2024 నుండి 31 జూలై 2024 వరకు ప్రత్యేక డ్రైవ్ చేపడతామన్నారు. ఇందుకోసం ఒక సబ్ ఇన్‌స్పెక్టర్, నలుగురు పోలీసు కానిస్టేబుల్‌లు ఉండేలా (ఒక మహిళా పోలీసు హెడ్ కానిస్టేబుల్‌తో సహా) ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని , చిన్నారుల కోసం పని చేసే వివిధ శాఖల లైన్ డిపార్ట్మెంట్ అధికారులు సమన్వయంతో పని చేసి అనాథ పిల్లలను చేరదియడం తో పాటు వెట్టి చాకిరి నుండీ విముక్తి కల్పించాలని అన్నారు . చిన్నారుల జీవితాలలో వెలుగులు నింపడం ప్రభుత్వా శాఖల తో పాటు తల్లీ దండ్రులకు, బాధ్యతా గల ప్రతి పౌరుని కి ఉందన్న విషయన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని అన్నారు. అనంతరం అందుకు సంబంధించిన పోస్టర్స్ ను జిల్లా ఎస్పీ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటి చైర్ పర్సన్ సహదేవుడు, సభ్యులు జయబారతి , సైలజ, జిల్లా లేబర్ డిపార్ట్మెంట్ అధికారి మహేశ్ కుమార్ , ముష్కాన్ టీమ్ ఇంచార్జి ఎస్సై కేశవ రావు, పోలీస్ సిబ్బంది డి.ఇ.ఓ ఆఫీస్ అధికారి వేంకటేశ్వర రావు, వైద్య శాఖ అధికారి రాజు, ఆర్ డి ఓ ఆఫీస్ ఏ.ఓ విజయ్ కుమార్, డీసీపీ ఓ నరసింహ, పలు ఎన్ జి %శీ%సంఘాల అధికారులు పాల్గొన్నారు.




# అధికారులు సమన్వయంతో కృషి చేయాలి

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 4(ప్రభాత ఉదయం)గ్రామాలలో విద్య, వైద్యంతో పాటు అన్ని రంగాలలో అభివృద్ధి పరిచే దిశగా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలనీ జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు కోరారు. గురువారం జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలంలో నీతి ఆయోగ్ ఆధ్వర్యంలో " సంపూర్ణత అభియాన్" కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఇందులో భాగంగా మండల కేంద్రంలో విద్యార్థులతో భారీ అవగాహన ర్యాలీని నిర్వహించి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి గ్రామంలో అభివృద్ధి సాధించే విధంగా ప్రతిజ్ఞ గావించారు. కార్యక్రమం ప్రారంభోత్సవానికి ముందు జిల్లా అదరపు కలెక్టర్ నీతి ఆయోగ్ ఢిల్లీ ప్రతినిధి శ్రియ నాయర్, సంబంధిత అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి మాట్లాడుతూ, నీతి ఆయోగ్ ద్వారా దేశంలోని 500 మండలాలను వెనుకబడిన మండలాలుగా గుర్తించడం జరిగిందని, ఇందులో గట్టు మండలాన్ని కూడా వెనుకబడిన మండలంగా గుర్తించినట్లు ఆయన తెలిపారు. ఈనెల 4వ తేదీ నుండి సెప్టెంబర్ 30వ తేదీ వరకు 6 అంశాలపై అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు ఎప్పటికప్పుడు వైద్య చికిత్సలు, బాలింతలకు పౌష్టికాహారం, మండలంలోని గ్రామాలలో 30 సంవత్సరాలకు పైబడిన వారిలో రక్తపోటు, మధుమేహం వ్యాధులను గుర్తించడం, రైతులకు సాయిల్ హెల్త్ కార్డులు అందజేయడం, మహిళా సంఘాలకు రివాల్వింగ్ ఫండ్ 100 శాతం అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. గట్టు మండలంలో వైద్య విద్య ఆరోగ్యం వ్యవసాయ రంగాలలో అభివృద్ధి పరిచేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో






కృషి చేయాలి అన్నారు. మహిళా సంఘాల అభివృద్ధికి, కొత్తగా ఏర్పడే మహిళా సంఘాలకు ఆర్థిక అభివృద్ధి కోసం రుణాలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. గ్రామాలలో గర్భిణీలు, బాలింతల ఆరోగ్యం పట్ల ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు ప్రత్యేక చరచూపాలన్నారు. ఈ సందర్భంగా గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పౌష్టికాహారం తదితర అంశాలపై వైద్య ఆధ్వర్యంలో స్కిట్ నిర్వహించి అవగాహన కల్పించడం జరిగింది. టీచ్ ఫర్ చేంజ్, భవిష్య భారత్ అనే స్వచ్ఛంద సంస్థలు జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మంచి విద్యను అందించేందుకు పనిచేయడం జరుగుతుందని స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తెలిపారు. పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలు తమ వంతు కృషి చేస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నీతి ఆయోగ్ ఢిల్లీ ప్రతినిధి శ్రియ నాయర్, మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి, వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ నాయక్, వైద్య విద్య శాఖల అధికారులు, ఎంపీడీవో చెన్నయ్య, అంగన్వాడీలు, ఆశ వర్కర్లు, స్థానిక ప్రజాప్రతినిధులైన మాజీ ఎంపీపీ విజయ్, జెడ్పిటిసి శ్యామలతో పాటు పెద్ద ఎత్తున విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.